క్లుప్తంగా

ముగ్గురికి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు



పమిడిముక్కల: మండలం నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. మచిలీపట్నంలో గురువారం జరిగిన గురుపూజోత్సవంలో అగినపర్రు హైస్కూల్ హెచ్‌ఎం ఎస్‌వీఎస్‌ఎస్ ఫణికుమార్, సోషల్ టీచర్ మీర్జా అబుసిబ్‌తైన్, వీరంకి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వీరంకి వెంకటేశ్వరరావు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, ప్రశంసాపత్రం అందజేశారు. కలెక్టర్ బాలాజీ, డీఈఓ తాహెరా సుల్తానా, ఎమ్మెల్సీ లక్ష్మణరావు చేతుల మీదుగా అవార్డులు అందుకొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన ఫణికుమార్, అబుసిబ్‌తైన్, వెంకటేశ్వరరావులను ఉపాధ్యాయులు అభినందించారు.

బాలల సంరక్షణకు కఠిన చట్టాలు

ముదినేపల్లి రూరల్: బాలలు, మహిళల సంరక్షణకు ప్రభుత్వం అనేక చట్టాలు అమలు చేస్తున్నట్లు కై కలూరు సీడీపీవో దీప్తి అన్నారు. వడాలి జెడ్పీ హైస్కూల్లో మిషన్‌శక్తి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

గణేష్ ఉత్సవ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

పమిడిముక్కల: గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని పమిడిముక్కల సీఐ వై.చిట్టిబాబు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఉత్సవ కమిటీ ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు నిర్వహించదలచినవారు ముందస్తుగా ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, పంచాయతీ, అగ్నిమాపక, విద్యుత్, పోలీస్ స్టేషన్ ద్వారా డీఎస్పీ అనుమతి తీసుకోవాలన్నారు.

కొల్లేరుకు ముంచుకొస్తున్న ముప్పు

- కైకలూరు– ఏలూరు రహదారిపై రాకపోకలు బంద్
- శృంగవరప్పాడు– పైడిచింతపాడు రోడ్డుపై నాలుగు గండ్లు
- హడావుడిగా రొయ్యల పట్టుబడులు చేస్తున్న ఆక్వా రైతులు
- ఉప్పుటేరు వద్ద మట్టి దిబ్బలు తొలగింపునకు ఆదేశం



కైకలూరు - ఏలూరు రహదారిలో పరిస్థితిని సమీక్షిస్తున్న డీఎస్పీ, సీఐలు

కైకలూరు: అనుకున్నట్లే అయ్యింది.. ఎగువ నుంచి వచ్చే వరద నీటితో నానాటికీ కొల్లేరు ఉగ్రరూపం దాల్చుతోంది. పెదఎడ్లగాడి వద్ద గురువారం సాయంత్రానికి 3.5 మీటర్లు దాటి నీటిమట్టం రికార్డయ్యింది. కైకలూరు – ఏలూరు రహదారిపై పలు ప్రాంతాల్లో గండ్లు పడి రహదారిపై నుంచి నీరు పారుతోంది. దీంతో పోలీసులు ఈ రహదారిలో రాకపోకలు నిషేధించారు. పెదఎడ్లగాడి నుంచి పెనుమాకలంక, ఇంగిలింపాకలంక, శ్రీరామ్‌నగర్, నుచ్చుమిల్లి, తక్కెళ్లపాడు గ్రామ రహదారులను ముంచేత్తింది. విజయవాడలో వరద తగ్గుముఖం పట్టడంతో నీరు భారీగా కొల్లేరు చేరుతోంది.

ఉప్పుటేరును సైతం వదలని ఆక్రమణల బెడద కొల్లేరుకు చేరే వరద నీరు పెదఎడ్లగాడి వంతెన నుంచి 18 కిలోమీటర్ల దూరంలో సర్కారు కాల్వ వంతెనకు చేరి అక్కడ నుంచి ఉప్పుటేరు మీదుగా 50 కిలోమీటర్ల దూరంలోని చినగొల్లపాలెం సమీపంలోని సముద్రంలో కలుస్తోంది. కొల్లేరుతో పాటు ఉప్పుటేరు సైతం ఆక్రమణలకు గురైంది. దీంతో నీటి ప్రవాహం తగ్గింది. ఎగువ నుంచి నీటి ప్రవాహం పెరగడంతో శృంగవరప్పాడు గ్రామం నుంచి పైడి చింతపాడు మీదుగా ఏలూరు చేరే రహదారి మూడు ప్రాంతాల్లో గండిపడింది. దీంతో రాకపోకలను నిలుపుదల చేశారు. ఏలూరు డీఎస్పీ శ్రవణ్‌కుమార్, సీఐ కృష్ణకుమార్ ఏలూరుకు చేరే వాహనాలను దారి మళ్లిస్తున్నారు. గుడివాడ, గణపవరం మీదుగా ఏలూరు చేరాలని సూచిస్తున్నారు.

ముంపు ప్రాంతాల్లో అధికారుల పర్యటన

కైకలూరు మండలం కొల్లేరులంక గ్రామాల్లో నానాటికీ వరద నీరు చేరడంతో తహసీల్దారు ఉదయభాస్కరరావు, వరద నియంత్రణ ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్, కూటమి నేతలు బలే ఏసురాజు, త్రినాథరాజు, కొల్లి బాబీ గురువారం గ్రామాల్లో పర్యటించారు. శృంగవరప్పాడు నుంచి పైడిచింతపాడు రోడ్డు, పందిరిపల్లిగూడెం సచివాలయం సమీపంలో చేరిన నీటిని పరిశీలించారు. పెంచికలమర్రు, కొట్టాడ, జంగంపాడు పల్లెపాలెం, శృంగవరప్పాడు, ఉప్పుటేరు సమీప ప్రాంతాల్లో వరద పరిస్థితిని సమీక్షించారు. సర్కారు కాల్వ వారధి వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ముఖ్యంగా ఆలపాడు వద్ద నిర్మించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి కాంట్రాక్టరు ఉప్పుటేరు సమీపంలో మట్టి దిబ్బలు తొలగించకపోవడం వల్ల నీటి ప్రవాహానికి అడ్డుపడుతున్నాయని అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో తహసీల్దారు తక్షణం మట్టి దిబ్బలు తొలగించాలని ఆదేశించారు.

హడావుడిగా పట్టుబడులు.. ఇసుక బస్తాలు సిద్ధం

నానాటికీ ఎగువ నుంచి వరద నీరు చేరడంతో ఆక్వా రైతులు చేపల చెరువులను కాపాడుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా కొల్లేరు గ్రామాలకు సమీపంలోని చెరువుల వద్ద ఇసుక బస్తాలతో గట్లు కాపాడుకుంటున్నారు. ఇప్పటికే వందలాది ఇసుక బస్తాలను సిద్ధం చేసుకున్నారు. రొయ్యల రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో వైరస్‌ల ప్రభావం పెరిగే అవకాశం ఉండటంతో అందినకాడికి రొయ్యలను విక్రయించేస్తున్నారు. చేపల చెరువులకు గండ్లు పడితే రూ.కోట్లలో ఆక్వారంగం నష్టంపోయే ప్రమాదం ఉంది.



కొల్లేరు గ్రామాలను చూడటానికి పడవపై వెళుతున్న తహసీల్దార్, నేతలు



ఇంగిలింపాకలంక వద్ద చెరువులను కాపాడుకోవడానికి సిద్ధం చేసుకున్న ఇసుక బస్తాలు



మండవల్లి మండలంలో హడావుడిగా రొయ్యల పట్టుబడులు పడుతున్న రొయ్యల రైతులు

మదర్ థెరిస్సా స్ఫూర్తి ప్రతి ఒక్కరిలో ఉండాలి

మండవల్లి: మదర్ థెరిస్సా స్ఫూర్తి ప్రతి ఒక్కరిలో ఉండాలని ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, మండల శాఖ అధ్యక్షుడు టి.అప్పారావు, గ్రంథాలయాధికారి షేక్ పర్వీన్ అన్నారు. స్థానిక గ్రంథాలయం వద్ద గురువారం ఐక్య వేదిక ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా 27వ వర్ధంతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అమితాబేగం, వాసిరెడ్డి, వాసవి పాల్గొన్నారు.

ముంపు నీరు తొలగింపు



ముదినేపల్లి రూరల్: భారీ వర్షాల వల్ల అంతర్గత రోడ్లపై నిలిచిపోయిన ముంపు నీరును తరలించేందుకు తహసీల్దార్ సుభానీ చర్యలు తీసుకున్నారు. మండలంలోని పెదగొన్నూరు శివారు విశ్వనాద్రిపాలెంలో వర్షాల వల్ల అంతర్గత రోడ్లపై నీరు నిలిచి ప్రజలు అవస్థలు పడుతున్నారు. దీనిని గమనించిన తహసీల్దార్ గురువారం గ్రామానికి చేరుకొని రోడ్ల పరిస్థితిని పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకున్నారు. నిలిచిన వర్షపు నీటిని బయటకు పంపేందుకు పొక్లయిన్ ద్వారా కాలువ తవ్వించి తూములు అమర్చారు. తహసీల్దార్ తీసుకున్న చర్యలను గ్రామస్తులు అభినందించారు.

గురువులు ఆదర్శనీయులు



కైకలూరు మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

- ఎంపీపీ అడవి కృష్ణ
- కైకలూరులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

కైకలూరు: సమాజానికి విద్యా వెలుగులు నింపే గురువులు ఆదర్శనీయులని ఎంపీపీ అడవి కృష్ణ చెప్పారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంఈవో డి.రామారావు అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మండలం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా నందమాల మోజేస్(వెలంపేట), ముద్దినేని సునీత(వింజరం), గాథంశెట్టి వెంకట సీతామహాలక్ష్మి (చింతలచెరువు), బత్తుల డేవిడ్‌రాజు (పల్లెవాడ), బలే కృష్ణపండు (పెంచికలమర్రు), పళ్ళెం అర్జునరావు(ఆచవరం)ను సత్కరించారు. కార్యక్రమంలో కై కలూరు, కాచపట్నం సర్పంచులు దానం మేరీ నవరత్నకుమారి, ఉపాధ్యాయులు బొర్రా శ్యామ్‌సుందర్, మారెళ్ళ రవిశంకర్, దానం ప్రసాద్, చిట్టిబాబు, జయరాంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ స్కూల్‌లో...

గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని కైకలూరు ఫైర్‌స్టేషన్ రోడ్డులో ఉన్న నేషనల్ హైస్కూలు ఆడిటోరియంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయుడు, రిటైర్డ్ మ్యాథ్స్ టీచర్ గుడివాడ గోపాలకృష్ణ (జీకే)ను సీనియర్ న్యాయవాది గురజాడ ఉదయశంకర్ సన్మానించారు. కార్యక్రమంలో హైస్కూల్ డైరెక్టర్ గురజాడ చంద్రమోహన్ పాల్గొన్నారు. కై కలూరు పంచాయతీ కార్యాలయం వద్ద డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పూలమాలలు వేశారు.



పామర్రులో ఉపాధ్యాయుడు అంకరవిని సన్మానిస్తున్న ఎంఎల్‌సీ లక్ష్మణరావు, డీఈవో తాహెరా సుల్తానా

పెయ్యేరులో ఘనంగా గురుపూజోత్సవం

ముదినేపల్లి రూరల్: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను సత్కరించి గురువులపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. పెయ్యేరు ప్రాథమిక పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయుడు సీహెచ్ చక్రధర్‌ను ప్రధానోపాధ్యాయుడు బేతాళ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. అల్లూరు జెడ్పీ హైస్కూల్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు ఘన సన్మానం జరిగింది. దావు నాగరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. వాడవల్లి యూపీ స్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు సాయిలక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

గుడివాడలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

గుడివాడటౌన్: పట్టణంలో పలు విద్యాసంస్థల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక కేకేఆర్ గౌతమ్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ పి.లక్ష్మీ ప్రసాద్, ఎం.సత్యారామ్, కె.జ్యోతి, ఆర్.ప్రశాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో కె.రామకృష్ణ. టి.నాగమణి, కె.ఆంజనేయ కుమార్, ఎం.మాధవరావు తదితరులను సత్కరించారు. కొనకళ్ల సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంగలూరు డైట్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఎం వీజే అంజనేయులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు డి. ఆంజనేయులు తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో కొనకళ్ల సీతయ్య, దుడ్డు చిన్న, చిన్నం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



పెయ్యేరు పాఠశాలలో ఉపాధ్యాయుడికి సత్కారం

ఉత్తమ ఉపాధ్యాయుడు అంకరవికి సన్మానం

పామర్రు: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా పామర్రు గ్రామ పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శొంఠి అంక రవిని గురువారం మచిలీపట్నంలో సన్మానించారు. మచిలీపట్నంలో జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రదానోత్సవంలో అంకరవిని ఎంఎల్‌సీ లక్ష్మణరావు, డీఈవో తాహెరా సుల్తానాల చేతుల మీదుగా సన్మానించారు. పామర్రు ఎంఈవో–2 పద్మవాణి, సహచర ఉపాధ్యాయులు అంకరవిని అభినందించారు.

గుడ్లవల్లేరులో...

గుడ్లవల్లేరు: ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గురువారం గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ డి.కృష్ణవేణి, ఇన్‌చార్జి తహసీల్దార్ బి.కనకదుర్గ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్.ఐ షకీలాబేగం, ఉపాధ్యాయ సంఘ నేతలు పలువురు పాల్గొన్నారు.

గుడివాడ చానల్‌కు గండి

- నెల రోజుల ముందే హెచ్చరించిన 'సాక్షి'
- ఇరిగేషన్ శాఖ అధికారుల నిర్లక్ష్యం
- గండి పూడ్చేందుకు రైతుల తంటాలు

గుడివాడరూరల్: ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం పంట పొలాలను ముంచేసింది. గుడివాడ మండలం రామచంద్రాపురం వద్ద గుడివాడ చానల్ కరకట్ట బలహీనంగా మారి గండి పడే ప్రమాదం ఉందంటూ నెల రోజులు ముందుగానే 'సాక్షి' పత్రికలో కథనం ప్రచురించింది. నీటిపారుదల శాఖ అధికారులు ఈ విషయాన్ని పెడ చెవిన పెట్టడంతో తుఫాన్ వలన కురిసిన వర్షాలకు అనుకున్నంత పని అయ్యింది. గుడివాడ చానల్‌కు వర్షం, వరద నీటి వలన గండి పడి నీరు పంట పొలాల్లోకి చేరింది. 200 ఎకరాల మేర ఆయకట్టుకు ముంపు ప్రమాద సమస్య ఏర్పడింది. తుఫాన్ ప్రభావంతో ఇప్పటికే పంట పొలాల్లో నీరు ఎక్కువగా చేరింది. రైతులు ఆందోళన చెందుతున్న సమయంలో చానల్‌కు గండి పడి మరో ప్రమాదాన్ని తీసుకురావడంతో రైతులు బెంబేలెత్తుతున్నారు. అధికారులు నెల రోజుల కిందట సకాలంలో స్పందించి కరకట్టను పటిష్టం చేస్తే ప్రస్తుతం రైతులకు ముంపు బాధ తప్పేది. కరకట్ట బలహీనంగా ఉందని రైతులు ఇరిగేషన్ అధికారులకు తెలిపినా అధికారులు ఆ విషయాన్ని తేలికగా తీసుకుని వదిలేశారు. ప్రస్తుతం గండి పడినా అధికారులు సరిగా స్పందించకపోవడంతో పంట పొలాలను కాపాడుకునేందుకు రైతులే స్వయంగా గండిని పూడ్చే పనులు చేపట్టారు. మరో అల్పపీడనం ఏర్పడి వర్షాలు పడే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఇప్పటికైనా అధికారులు కరకట్టను పటిష్టపర్చి శాశ్వతంగా ముంపు సమస్య లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. అధికారులు పట్టించుకోకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు.



రామచంద్రాపురం వద్ద గండిని పూడ్చుతున్న రైతులు

రంగంలోకి ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు

గుడివాడరూరల్: బుడమేరు మహోగ్రరూపం దాల్చి ప్రమాదకరంగా మారడంతో ప్రభుత్వం గురువారం ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను రంగంలోకి దించింది. 40 మంది బృందంతో కూడిన ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సహాయ సామగ్రితో నందివాడ మండలం పుట్టగుంట చేరుకున్నారు. బుడమేరుకు ఎగువ నుంచి వరద నీరు భారీగా రావడంతో బుడమేరు డ్రైన్ గత ఐదు దశాబ్దాలుగా ఎన్నడూ లేని విధంగా వరద ప్రవాహం వచ్చి పరిసర గ్రామాలను ముంచెత్తాయి. బుడమేరు పరిధిలోని గ్రామాలకు వరద నీరు వలన సంబంధాలు తెగిపోవడంతో వాహన రాకపోకలకు బ్రేక్ పడింది. ముంపునకు గురైన గ్రామాల నుంచి ఇప్పటికే కొంతమంది నిర్వాసితులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు ట్రాక్టర్లు, పడవల ద్వారా తరలించారు. మరి కొంతమంది పశువులు, ఇతర కారణాల వలన గ్రామాల్లోనే ఉండిపోయారు. గ్రామాల్లో ఉన్న ప్రజలకు సహాయం అందించేందుకు రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రభుత్వం ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను తీసుకువచ్చింది.

వరద బాధితులకు ఆపన్నహస్తం

పామర్రు(తోట్లవల్లూరు): ఉయ్యూరు గ్రామానికి చెందిన ఎంకే ఇంగ్లిషు మీడియం స్కూల్ అధినేత ఎంకే బాబు ఆధ్వర్యంలో గురువారం దేవరపల్లి, భద్రిరాజుపాలెం, పిల్లివాని లంక, పాములలంక గ్రామాలకు చెందిన 1000 మంది బాధితులకు భోజనాలను అందజేశారు.

ద్వారకా సాయి సేవా సమితి ఆధ్వర్యంలో...

గుడివాడటౌన్: గుడివాడకు చెందిన శ్రీ ద్వారకా సాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం వరద బాధితులకు భోజన పొట్లాలు పంపిణీ చేశారు. 400 మందికి సరిపడా ఆహార పొట్లాలు, రొట్టెలు, బిస్కెట్‌లు, పండ్లు, వాటర్ బాటిల్స్ సిద్ధం చేసి వ్యాన్‌లో తరలించి వరద ముంపునకు గురైన సింగ్‌నగర్ లోని గంగానమ్మ గుడి, సాయిబాబా గుడి, కరకట్ట రామలింగేశ్వర స్వామి గుడి తదితర ప్రాంతాల్లో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ద్వారకా సాయి సేవా సమితి అధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి, సభ్యులు పాల్గొన్నారు.

వెంట్రప్రగడ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో...

మోపర్రు(పెదపారుపూడి): వరద ముంపునకు గురైన మోపర్రు పునరావాస కేంద్రంలో వెంట్రప్రగడ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో గురువారం 200 మంది బాధితులకు ఆహార పదార్థాల ప్యాకెట్లు సరఫరా చేశారు.

వరద బాధితులకు విరాళాల సేకరణ

కైకలూరు: వరద బాధితులను ఆదుకోడానికి ముందుకొచ్చి వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరిస్తున్నారు. కైకలూరులో కార్నర్ స్టోన్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ విద్యార్థులు రూ.25,278 నగదును గురువారం బాధితుల కోసం సేకరించారు. కూటమి నేతలు కైకలూరు పట్టణంలో భారీ ఎత్తున విరాళాలు సేకరిస్తున్నారు. కార్యక్రమంలో పీజేఎస్ మాల్యాద్రి, పోలవరపు లక్ష్మీరాణి, మహమ్మద్ జానీ, పైడిమర్రి రాధాకృష్ణ, కట్టా వీరరాఘవులు, తలారి రాజేష్, ఓగిరాల శ్రీకాంత్, గడిదేసి విజయ్‌కుమార్, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

పాలు, దుప్పట్లు పంపిణీ చేసిన పామర్రు ఎమ్మెల్యే కుమార రాజా

పెదపారుపూడి: పెదపారుపూడి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బాధితులకు గురువారం ఎమ్మెల్యే వర్ల కుమార రాజా పాలు, దుప్పట్లు, నిత్యవసర సరుకులను అందించారు.

బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ

పామర్రు(తోట్లవల్లూరు): తోట్లవల్లూరు గ్రామంలో పునరావాస కేంద్రాల్లో ఉన్న కృష్ణానది వరద ముంపు లంక గ్రామ ప్రజలను గురువారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ పరామర్శించారు. వారికి బ్రెడ్లు, బిస్కెట్లు, వాటర్‌బాటిళ్లను పంపిణీ చేశారు.

విలియమ్స్ నవగ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో...

కోసూరు(మొవ్వ): మొవ్వ మండలం కోసూరు గ్రామంలోని విలియమ్స్ నవగ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ పాస్టర్ జి.రాజ ఆధ్వర్యంలో విజయవాడ–అవనిగడ్డ కరకట్టపై కొక్కిలిగడ్డ, కొత్తపాలెం, బొబ్బర్లంక గ్రామాల్లో గురువారం సుమారు 500 మందికి ఆహార పదార్థాలను అందజేశారు.

బాధితులకు పునరావాస కేంద్రం ఏర్పాటు

గుడ్లవల్లేరు: పోల్‌రాజ్, బంటుమిల్లి కాల్వల మధ్య నివాసం ఉండే వరద ముంపు బాధితులకు గురువారం కౌతవరం ప్రభుత్వ పాఠశాలలో ఇన్‌చార్జి తహసీల్దార్ బి.కనకదుర్గ పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బాధితులకు అవసరమైన భోజన ఏర్పాట్లను ఆర్.ఐ షకీలాబేగం చేపట్టారు.

బుడమేరుకు పెరిగిన వరద

- జల దిగ్బంధంలో గుడివాడ– హనుమాన్ జంక్షన్ రహదారి
- పుట్టగుంట వంతెన వద్ద 24.5 అడుగులకు చేరిన నీటిమట్టం
- వాహన రాకపోకలకు ఆరవ రోజూ బ్రేక్
- నదులను తలపిస్తున్న పంట పొలాలు
- పలు గ్రామాలకు రవాణా సౌకర్యాలు బంద్

గుడివాడరూరల్: బుడమేరు ఉగ్ర రూపం కొనసాగుతూనే ఉంది. రోజురోజుకీ ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో ప్రవాహం పెరుగుతోంది. పుట్టగుంట వంతెన వద్ద నీటిమట్టం గురువారం 24.5 అడుగులకు చేరుకోవడంతో పరిస్థితి ప్రమాదకరంగా మారింది. వరుసగా ఆరవ రోజు కూడా గుడివాడ–హనుమాన్ జంక్షన్ రహదారిపై (ఎంఎన్‌కే రహదారి) వాహన రాకపోకలను నిలిపివేశారు. పుట్టగుంట వంతెన వద్ద నుంచి జనార్దనపురం వరకు 3 కిలో మీటర్ల మేర రోడ్డుపై నీళ్లు మోకాళ్లలోతు వరకు నిలిచిపోయాయి. అటు జంక్షన్ వైపు పుట్టగుంట నుంచి ఆరుగొలను వరకు కూడా అదే రకంగా రోడ్డు మునిగిపోవడంతో అధికారులు పూర్తిగా రాకపోకలను నిలిపివేశారు. పాదచారులను సైతం రోడ్డుపై వెళ్లవద్దని ఆదేశాలు జారీ చేశారు. ఐదు దశాబ్దాలుగా ఎన్నడూ చూడని విధంగా వరద బీభత్సం సృష్టించడంతో బుడమేరు పరివాహక ప్రాంతాల్లోని పుట్టగుంట, పెదలింగాల, చిన లింగాల, ఒద్దుల మెరక, చేదుర్తిపాడు, అరిపిరాల పూర్తిగా నీట మునిగాయి. గృహాల్లో నీరు చేరి రోడ్లు పూర్తిగా మునిగి ప్రజలు నిరాశ్రయులయ్యారు. ప్రజలను అధికారులు అటు కానుమోలు, ఇటు నందివాడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించారు.

కరకట్టలకు పొంచి ఉన్న ప్రమాదం

పుట్టగుంట నుంచి ఇలపర్రు వరకు విస్తరించి ఉన్న డ్రైన్ కరకట్ట కొన్నిచోట్ల బలహీనంగా మారి గండ్లు పడే పరిస్థితులు ఏర్పడడంతో ప్రజలతో పాటు ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు. అరిపిరాల వద్ద కరకట్ట కోతకు గురై ప్రమాదకరంగా మారింది. అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులతో పాటు ఆక్వా రైతులు తామే స్వయంగా ఇసుక బస్తాలను తీసుకువచ్చి బలహీనంగా ఉన్న కరకట్టలను పటిష్టం చేశారు. అధికారులు మాత్రం తూతూ మంత్రంగా పొక్లెయిన్‌ను పెట్టి తూడు తొలగింపు పనులు చేపట్టి చేతులు దులుపుకొన్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో డ్రైన్‌లో ఉన్న గుర్రపుడెక్క , తూడును కాంట్రాక్టర్లు తీసి ఉంటే కరకట్టలు ప్రమాదకర స్థితికి వచ్చేవి కావని రైతులు అంటున్నారు. తూడు అడ్డుపడటం వలన నీరు సవ్యంగా సాగక కరకట్టలకు ఎగదన్ని కోతకు గురవుతున్నాయని ఆరోపిస్తున్నారు.

నీటిలో నానుతున్న పంట

బుడమేరు పరివాహక ప్రాంతాలతో పాటు జనార్దనపురం, తమిరిశ, పెదలింగాల, చిన లింగాల గ్రామాల్లో ఈ ఖరీఫ్ సీజన్‌కు 4500 ఎకరాల్లో సాగు చేశారు. వరదల వలన పంట పొలాలు నదుల్లా మారాయి. వారం రోజులు గడుస్తున్నా నీరు బయటకు పోయే మార్గం లేకపోవడంతో పంట నీటిలోనే నానుతోంది. పంట కుళ్లి ఎందుకూ పనికిరాకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిండా ముంచిన వన్నేరు, బుడమేరు డ్రెయిన్‌లు

మోపర్రు(పెదపారుపూడి): భారీ వర్షాలకు ఎగువ నుంచి వస్తున్న వరదకు వన్నేరు, బుడమేరు డ్రెయిన్‌లకు గండ్లు పడటంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. మండలంలోని వింజరంపాడు వద్ద వన్నేరు డ్రెయిన్‌కు మూడు చోట్ల గండ్లు పడటంతో వరద నీరు పంట పొలాలను ముంచెత్తాయి. దీంతో పంట పొలాలన్నీ చేపల చెరువులను తలపిస్తున్నాయి. ఏకంగా సుమారు 3వేల ఎకరాల పంట నీటిలో నానుతోంది. సుమారు 4 అడుగుల లోతు వరకు నీళ్లు ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వింజరంపాడు, మోపర్రు, దోసపాడు, తమ్మలంపాడు గ్రామాల్లో ఉన్న పంట పొలాలన్నీ చేపల చెరువుల్లా దర్శనమిస్తున్నాయి.



పుట్టగుంట వద్ద గురువారం ఉధృతంగా ప్రవహిస్తున్న బుడమేరు

బుడమేరుకు పెరిగిన వరద

- జల దిగ్బంధంలో గుడివాడ- హనుమాన్ జంక్షన్ రహదారి
- పుట్టగుంట వంతెన వద్ద 24.5 అడుగులకు చేరిన నీటిమట్టం
- వాహన రాకపోకలకు ఆరవ రోజూ బ్రేక్
- నదులను తలపిస్తున్న పంట పొలాలు
- పలు గ్రామాలకు రవాణా సౌకర్యాలు బంద్

గుడివాడరూరల్: బుడమేరు ఉగ్ర రూపం కొనసాగుతూనే ఉంది. రోజురోజుకీ ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో ప్రవాహం పెరుగుతోంది. పుట్టగుంట వంతెన వద్ద నీటి మట్టం గురువారం 24.5 అడుగులకు చేరుకోవడంతో పరిస్థితి ప్రమాదకరంగా మారింది. వరుసగా ఆరవ రోజు కూడా గుడివాడ-హనుమాన్ జంక్షన్ రహదారిపై (ఎంఎస్‌కే రహదారి) వాహన రాకపోకలను నిలిపివేశారు. పుట్టగుంట వంతెన వద్ద నుంచి జనార్దనపురం వరకు 3 కిలో మీటర్ల మేర రోడ్డుపై నీళ్ల మోకాళ్లలోతు వరకు నిలిచిపోయాయి. అటు జంక్షన్ వైపు పుట్టగుంట నుంచి ఆరుగొలను వరకు కూడా అదే రకంగా రోడ్డు మునిగిపోవడంతో అధికారులు పూర్తిగా రాకపోకలను నిలిపివేశారు. పాదచారులను సైతం రోడ్డుపై వెళ్లవద్దని ఆదేశాలు జారీ చేశారు. ఐదు దశాబ్దాలుగా ఎన్నడూ చూడని విధంగా వరద బీభత్సం సృష్టించడంతో బుడమేరు పరివాహక ప్రాంతాల్లోని పుట్టగుంట, పెదలింగాల, చిన లింగాల, ఒడ్డుల మెరక, చేదుర్తిపాడు, అరిపిరాల పూర్తిగా నీట మునిగాయి. గృహాల్లో నీరు చేరి రోడ్లు పూర్తిగా మునిగి ప్రజలు నిరాశ్రయులయ్యారు.


పుట్టగుంట వద్ద గురువారం ఉధృతంగా ప్రవహిస్తున్న బుడమేరు


అరిపిరాల వద్ద కోతకు గురవుతున్న బుడమేరు కరకట్ట


పుట్టగుంట వద్ద పడవల ద్వారా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్న రెవెన్యూ సిబ్బంది

రంగంలోకి ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు

- స్పీడ్ బోట్ల సహాయంతో బాధితులకు ఆహారం సరఫరా
- పుట్టగుంట వద్దకు 40 మంది ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది రాక

గుడివాడరూరల్: బుడమేరు మహోగ్రరూపం దాల్చి ప్రమాదకరంగా మారడంతో ప్రభుత్వం గురువారం ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను రంగంలోకి దించింది. 40 మంది బృందంతో కూడిన ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సహాయ సామగ్రితో నందివాడ మండలం పుట్టగుంట చేరుకున్నారు. బుడమేరుకు ఎగువ నుంచి వరద నీరు భారీగా రావడంతో బుడమేరు డ్రైన్ గత ఐదు దశాబ్దాలుగా ఎన్నడూ లేని విధంగా వరద ప్రవాహం వచ్చి పరిసర గ్రామాలను ముంచెత్తాయి. బుడమేరు పరిధిలోని గ్రామాలకు వరద నీరు వలన సంబంధాలు తెగిపోవడంతో వాహన రాకపోకలకు బ్రేక్ పడింది. ముంపునకు గురైన గ్రామాల నుంచి ఇప్పటికే కొంత మంది నిర్వాసితులను ప్రభుత్వం ఏర్పాటు


నందివాడ మండలం పుట్టగుంట చేరుకున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు

చేసిన పునరావాస కేంద్రాలకు ట్రాక్టర్లు, పడవల ద్వారా తరలించారు. మరికొంతమంది పశువులు, ఇతర కారణాల వలన గ్రామాల్లోనే ఉండిపోయారు. గ్రామాల్లో ఉన్న ప్రజలకు సహాయం అందించేందుకు రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రభుత్వం ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను తీసుకువచ్చింది. పుట్టగుంట గ్రామానికి చేరుకున్న బృందాలు తమతో తీసుకువచ్చిన స్పీడ్ మరబోట్లను సిద్ధం చేసుకున్నారు. వరద ప్రవాహాన్ని అంచనా వేయడానికి బృందాలు వేర్వేరుగా ముంపు బారిన పడిన పెదలింగాల, చేదుర్తిపాడు, అరిపిరాల, ఒడ్డుల మెరక తదితర గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో ఉన్న వారికి సాయం అందించేందుకు గ్రామగ్రామాన బృందాలుగా విడిపోయి ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సేవలు అందిస్తున్నారు.

ఆహారం అందజేత

గ్రామాలతో పాటు పునరావాస కేంద్రాల్లో ఉంటున్న వరద బాధితులకు, అధికారులకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాలతో ఎమ్మెల్యే సోదరులు వెనిగండ్ల రామకృష్ణ, కామేపల్లి తులసీబాబు ఆహారాన్ని సమకూరుస్తున్నారు. 12వేల ఆహార ప్యాకెట్లను ముంపులో ఉన్న గ్రామాలు, పునరావాస కేంద్రాలకు పంపిస్తున్నారు. రవాణా సౌకర్యం లేని గ్రామాలకు స్పీడ్ బోట్ల సాయంతో ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది ద్వారా ఆహారాన్ని చేరవేస్తున్నారు. పునరావాస కేంద్రాలకు అధికారులతో పాటు ఎమ్మెల్యే అనుచర గణం భోజన వసతిని కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ మల్లిక, రూరల్ సీఐ ఎస్ఎల్ఆర్ సోమేశ్వరరావు, ఎస్ఐలు కె.శ్రీనివాస్, ఎన్.చంటిబాబు, టీడీపీ నాయకులు కడియాల గణేష్, పంచకర్ల మహేష్, టీడీపీ మండల అధ్యక్షుడు దానేసి సన్యాసిరావు పాల్గొన్నారు.

గుడివాడ చానల్‌కు గండి

- నెల రోజుల ముందే హెచ్చరించిన 'సాక్షి'
- ఇరిగేషన్ శాఖ అధికారుల నిర్లక్ష్యం
- గండి పూడ్చేందుకు రైతుల తంటాలు

గుడివాడరూరల్: ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం పంట పొలాలను ముంచేసింది. గుడివాడ మండలం రామచంద్రాపురం వద్ద గుడివాడ చానల్ కరకట్ట బలహీనంగా మారి గండి పడే ప్రమాదం ఉందంటూ నెల రోజులు ముందుగానే 'సాక్షి' పత్రికలో కథనం ప్రచురించింది. నీటిపారుదల శాఖ అధికారులు ఈ విషయాన్ని పెడ చెవిన పెట్టడంతో తుఫాన్ వలన కురిసిన వర్షాలకు అనుకున్నంత పని అయ్యింది. గుడివాడ చానల్‌కు వర్షం , వరద నీటి వలన గండి పడి నీరు పంట పొలాల్లోకి చేరింది. 200 ఎకరాల మేర ఆయకట్టుకు ముంపు ప్రమాద సమస్య ఏర్పడింది. తుఫాన్ ప్రభావంతో ఇప్పటికే పంట పొలాల్లో నీరు ఎక్కువగా చేరింది. రైతులు ఆందోళన చెందుతున్న సమయంలో చానల్‌కు గండి పడి మరో ప్రమాదాన్ని తీసుకురావడంతో రైతులు బెంబేలెత్తుతున్నారు. అధికారులు నెల రోజుల కిందట సకాలంలో స్పందించి కరకట్టను పటిష్టం చేస్తే ప్రస్తుతం రైతులకు ముంపు బాధ తప్పేది. కర


రామచంద్రాపురం వద్ద గండిని పూడ్చుతున్న రైతులు

కట్ట బలహీనంగా ఉందని రైతులు ఇరిగేషన్ అధికారులకు తెలిపినా అధికారులు ఆ విషయాన్ని తేలికగా తీసుకుని వదిలేశారు. ప్రస్తుతం గండి పడినా అధికారులు సరిగా స్పందించకపోవడంతో పంట పొలాలను కాపాడుకునేందుకు రైతులే స్వయంగా గండిని పూడ్చే పనులు చేపట్టారు. మరో అల్పపీడనం ఏర్పడి వర్షాలు పడే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఇప్పటికైనా అధికారులు కరకట్టను పటిష్టపర్చి శాశ్వతంగా ముంపు సమస్య లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. అధికారులు పట్టించుకోకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు.


నాగాపురం వద్ద చేపల చెరువులా ఉన్న పంట పొలాలు

ప్రజలను అధికారులు అటు కానుమోలు, ఇటు నందివాడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించారు.

కరకట్టలకు పొంచి ఉన్న ప్రమాదం

పుట్టగుంట నుంచి ఇలపర్రు వరకు విస్తరించి ఉన్న డ్రైన్ కరకట్ట కొన్నిచోట్ల బలహీనంగా మారి గండ్లు పడే పరిస్థితులు ఏర్పడడంతో ప్రజలతో పాటు ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు. అరిపిరాల వద్ద కరకట్ట కోతకు గురై ప్రమాదకరంగా మారింది. అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులతో పాటు ఆక్వా రైతులు తామే స్వయంగా ఇసుక బస్తాలను తీసుకువచ్చి బలహీనంగా ఉన్న కరకట్టలను పటిష్టం చేశారు. అధికారులు మాత్రం తూతూ మంత్రంగా పొక్లెయిన్‌ను పెట్టి తూడు తొలగింపు పనులు చేపట్టి చేతులు దులుపుకొన్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో డ్రైన్‌లో ఉన్న గుర్రపుడెక్క , తూడును కాంట్రాక్టర్లు తీసి ఉంటే కరకట్టలు ప్రమాదకర స్థితికి వచ్చేవి కావని రైతులు అంటున్నారు. తూడు అడ్డుపడటం వలన నీరు సవ్యంగా సాగక కరకట్టలకు ఎగదన్ని కోతకు గురవుతున్నాయని, అధికారుల నిర్లక్ష్యమే ప్రస్తుత పరిస్థితులకు కారణమని రైతులు ఆరోపిస్తున్నారు.

నీటిలో నానుతున్న పంట

బుడమేరు పరివాహక ప్రాంతాలతో పాటు జనార్దనపురం, తమిరిశ, పెదలింగాల, చిన లింగాల గ్రామాల్లో ఈ ఖరీఫ్ సీజన్‌కు 4500 ఎకరాల్లో సాగు చేశారు. వరదల వలన పంట పొలాలు నదుల్లా మారాయి. వారం రోజులు గడుస్తున్నా నీరు బయటకు పోయే మార్గం లేకపోవడంతో పంట నీటిలోనే నానుతోంది. పంట కుళ్లి ఎందుకూ పనికిరాకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిండా ముంచిన వన్నేరు, బుడమేరు డ్రెయిన్‌లు

మోపర్రు(పెదపారుపూడి): భారీ వర్షాలకు ఎగువ నుంచి వస్తున్న వరదకు వన్నేరు, బుడమేరు డ్రెయిన్‌లకు గండ్లు పడటంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. మండలంలోని వింజరంపాడు వద్ద వన్నేరు డ్రెయిన్‌కు మూడు చోట్ల గండ్లు పడటంతో వరద నీరు పంట పొలాలను ముంచెత్తాయి. దీంతో పంట పొలాలన్నీ చేపల చెరువులను తలపిస్తున్నాయి. ఏకంగా సుమారు 3వేల ఎకరాల పంట నీటిలో నానుతోంది. సుమారు 4 అడుగుల లోతు వరకు నీళ్లు ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వింజరంపాడు, మోపర్రు, దోసపాడు, తమ్మలంపాడు గ్రామాల్లో ఉన్న పంట పొలాలన్నీ చేపల చెరువుల్లా దర్శనమిస్తున్నాయి.

క్లుప్తంగా

ముగ్గురికి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు



పమిడిముక్కల: మండలం నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. మచిలీపట్నంలో గురువారం జరిగిన గురుపూజోత్సవంలో అగినపర్రు హైస్కూల్ హెచ్ఎం ఎస్‌వీఎస్ఎస్ ఫణికుమార్, సోషల్ టీచర్ మీర్జా అబుసిబ్‌తైన్, వీరంకి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వీరంకి వెంకటేశ్వరరావు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, ప్రశంసాపత్రం అందజేశారు. కలెక్టర్ బాలాజీ, డీఈఓ తాహెరా సుల్తానా, ఎమ్మెల్సీ లక్ష్మణరావు చేతుల మీదుగా అవార్డులు అందుకొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన ఫణికుమార్, అబుసిబ్‌తైన్, వెంకటేశ్వరరావులను ఉపాధ్యాయులు అభినందించారు.

బాలల సంరక్షణకు కఠిన చట్టాలు

ముదినేపల్లి రూరల్: బాలలు, మహిళల సంరక్షణకు ప్రభుత్వం అనేక చట్టాలు అమలు చేస్తున్నట్లు కైకలూరు సీడీపీవో దీప్తి అన్నారు. వడాలి జెడ్పీ హైస్కూల్లో మిషన్‌శక్తి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

గణేష్ ఉత్సవ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

పమిడిముక్కల: గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని పమిడిముక్కల సీఐ వై.చిట్టిబాబు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఉత్సవ కమిటీ ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు నిర్వహించదలచినవారు ముందస్తుగా ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, పంచాయతీ, అగ్నిమాపక, విద్యుత్, పోలీస్ స్టేషన్ ద్వారా డీఎస్పీ అనుమతి తీసుకోవాలన్నారు.

వరద బాధితులకు ఆపన్నహస్తం

పామర్రు(తోట్లవల్లూరు): ఉయ్యూరు గ్రామానికి చెందిన ఎంకే ఇంగ్లిషు మీడియం స్కూల్ అధినేత ఎంకే బాబు ఆధ్వర్యంలో గురువారం దేవరపల్లి, భద్రిరాజుపాలెం, పిల్లివాని లంక, పాములలంక గ్రామాలకు చెందిన 1000 మంది బాధితులకు భోజనాలను అందజేశారు.

ద్వారకా సాయి సేవా సమితి ఆధ్వర్యంలో...

గుడివాడటౌన్: గుడివాడకు చెందిన శ్రీ ద్వారకా సాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం వరద బాధితులకు భోజన పొట్లాలు పంపిణీ చేశారు. 400 మందికి సరిపడా ఆహార పొట్లాలు, రొట్టెలు, బిస్కెట్‌లు, పండ్లు, వాటర్ బాటిల్స్ సిద్ధం చేసి వ్యాన్‌లో తరలించి వరద ముంపునకు గురైన సింగ్ నగర్ లోని గంగానమ్మ గుడి, సాయిబాబా గుడి, కరకట్ట రామలింగేశ్వర స్వామి గుడి తదితర ప్రాంతాల్లో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ద్వారకా సాయి సేవా సమితి అధ్యక్షుడు దండమూడి సీతా రామస్వామి, సభ్యులు పాల్గొన్నారు.

వెంట్రప్రగడ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో...

మోపర్రు(పెదపారుపూడి): వరద ముంపునకు గురైన మోపర్రు పునరావాస కేంద్రంలో వెంట్రప్రగడ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో గురువారం 200 మంది బాధితులకు ఆహార పదార్థాల ప్యాకెట్లు సరఫరా చేశారు.

వరద బాధితులకు విరాళాల సేకరణ

కైకలూరు: వరద బాధితులను ఆదుకోడానికి ముందుకొచ్చి వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరిస్తున్నారు. కైకలూరులో కార్నర్ స్టోన్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ విద్యార్థులు రూ.25,278 నగదును గురువారం బాధితుల కోసం సేకరించారు. కూటమి నేతలు కైకలూరు పట్టణంలో భారీ ఎత్తున విరాళాలు సేకరిస్తున్నారు. కార్యక్రమంలో పీజీఎస్ మాల్యాద్రి, పోలవరపు లక్ష్మీరాణి, మహమ్మద్ జానీ, పైడిమర్రి రాధాకృష్ణ, కట్టా వీరరాఘవులు, తలారి రాజేష్, ఒగిరాల శ్రీకాంత్, గడిదేసి విజయ్‌కుమార్, బ్రహ్మజీ తదితరులు పాల్గొన్నారు.

పాలు, దుప్పట్లు పంపిణీ చేసిన పామర్రు ఎమ్మెల్యే కుమార రాజా

పెదపారుపూడి: పెదపారుపూడి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బాధితులకు గురువారం ఎమ్మెల్యే వర్ల కుమార రాజా పాలు, దుప్పట్లు, నిత్యవసర సరుకులను అందించారు.

బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ

పామర్రు(తోట్లవల్లూరు): తోట్లవల్లూరు గ్రామంలో పునరావాస కేంద్రాల్లో ఉన్న కృష్ణానది వరద ముంపు లంక గ్రామ ప్రజలను గురువారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ పరామర్శించారు. వారికి బ్రెడ్లు, బిస్కెట్లు, వాటర్‌బాటిళ్లను పంపిణీ చేశారు.

విలియమ్స్ నవగ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో...

కోసూరు(మొవ్వ): మొవ్వ మండలం కోసూరు గ్రామంలోని విలియమ్స్ నవగ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ పాస్టర్ జి.రాజ ఆధ్వర్యంలో విజయవాడ-అవనిగడ్డ కరకట్టపై కొక్కిలిగడ్డ, కొత్తపాలెం, బొబ్బర్లంక గ్రామాల్లో గురువారం సుమారు 500 మందికి ఆహార పదార్థాలను అందజేశారు.

బాధితులకు పునరావాస కేంద్రం ఏర్పాటు

గుడ్లవల్లేరు: పోల్‌రాజ్, బంటుమిల్లి కాల్వల మధ్య నివాసం ఉండే వరద ముంపు బాధితులకు గురువారం కొత్తవరం ప్రభుత్వ పాఠశాలలో ఇన్‌చార్జి తహసీల్దార్ బి.కనకదుర్గ పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బాధితులకు అవసరమైన భోజన ఏర్పాట్లను ఆర్.ఐ షకీలాబేగం చేపట్టారు.

ఘనంగా గురుపూజోత్సవం

గుడివాడటౌన్: పట్టణంలో పలు విద్యాసంస్థల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక కేకేఆర్ గౌతమ్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ పి.లక్ష్మీ ప్రసాద్, ఎం .సత్యారామ్, కె.జ్యోతి, ఆర్.ప్రశాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో కె.రామకృష్ణ. టి.నాగమణి, కె.ఆంజనేయ కుమార్, ఎం .మాధవరావు తదితరులను సత్కరించారు. కొనకళ్ల సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంగలూరు డైట్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఎంవీజే ఆంజనేయులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు డి. ఆంజనేయులు తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో కొనకళ్ల సీతయ్య, దుడ్డు చిన్న, చిన్నం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయుడు అంకరవిని సన్మానిస్తున్న ఎంఎల్‌సీ లక్ష్మణరావు, డీఈవో సుల్తానా

ఉత్తమ ఉపాధ్యాయుడు అంకరవికి సన్మానం

పామర్రు: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా పామర్రు గ్రామ పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శొంఠి అంక రవిని గురువారం మచిలీపట్నంలో సన్మానించారు. మచిలీపట్నంలో జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రదానోత్సవంలో అంకరవిని ఎంఎల్‌సీ లక్ష్మణరావు, డీఈవో తాహెరా సుల్తానాల చేతుల మీదుగా సన్మానించారు. పామర్రు ఎంఈవో-2 పద్మవాణి, సహచర ఉపాధ్యాయులు అంకరవిని అభినందించారు.

గుడ్లవల్లేరులో...

గుడ్లవల్లేరు: ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గురువారం గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ డి.కృష్ణవేణి, ఇన్‌చార్జి తహసీల్దార్ బి.కనకదుర్గ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్.ఐ షకీలాబేగం పాల్గొన్నారు.

జాతీయ అవార్డు అందుకున్న మిద్దె

గుడివాడ టౌన్: గుడివాడ ఎస్‌పీఎస్ మున్సిపల్ హైస్కూల్ ఉపాధ్యాయుడు మిద్దె శ్రీనివాసరావు గురువారం ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. అవార్డు పొందిన శ్రీనివాసరావును పాఠశాల ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అభినందించారు.


జాతీయ అవార్డు అందుకుంటున్న శ్రీనివాసరావు

నృత్య కళాకారిణి 'సాహితి'కి సన్మానం



జమీగొల్వేపల్లి(పామర్రు): పద్మశ్రీ ఘంటసాల-ఎన్టీఆర్ స్మారక సంగీత కళాపీఠం వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని జమీగొల్వేపల్లి గ్రామానికి చెందిన కూచిపూడి నృత్య కారిణి కుమారి 'సాహితి'ని గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాపీఠం అధ్యక్ష, కార్యదర్శులు కాటూరి వెంకట మురళీ కృష్ణ, నందిపాటి హేమంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన వేగుంట రవికుమార్, రాజీల కుమార్తె సాహితి అమెరికాలో నివసిస్తూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కూచిపూడి నృత్య కళను నేర్చుకుందని అన్నారు. అమెరికా నుంచి భారతదేశం వచ్చి శ్రీశైలం దేవస్థానంలో, తిరుమల తిరుపతి దేవస్థానంలో, కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రం, విశాఖపట్నం, విజయవాడ తదితర ముఖ్య ప్రాంతాలలోనే కాక అనేక చోట్ల నృత్య ప్రదర్శనలు ఇచ్చిందని అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో గత నెల 3వ తేదీన అమెరికా నుంచి వచ్చి గురువుల సమక్షంలో కూచిపూడి నాట్యం రంగప్రవేశం చేసిందని చెప్పారు. సాహితి నృత్యంతో పాటు, కరాటే బ్లాక్ బెల్టు సాధించిందని అన్నారు. ఇంకా టెన్నిస్, స్విమ్మింగ్‌లలో అనేక బహుమతులను గెలుచుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. అమెరికాలో యూనివర్సిటీ ఆఫ్ వర్జీనియాలో మెకిలెన్ టైర్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసిందని చెప్పారు. అనంతరం సాహితిని 'బహుముఖ ప్రజ్ఞాశాలి 'పేరిట సత్కరించారు. కార్యక్రమంలో కళాపీఠం గౌరవ సలహాదారు బీవీఎస్ మనోహర్, జమీగొల్వేపల్లి సొసైటీ మాజీ అధ్యక్షుడు పొట్లూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుండాబత్తినకు గిడుగు పురస్కారం

గుడివాడటౌన్: తెలుగు భాషాభివృద్ధికి నిర్విరామంగా సేవలందిస్తున్న సినీ గేయ రచయిత గుండాబత్తిన పీటర్‌కు గిడుగు పురస్కారం ప్రదానం చేశారు. స్థానిక ఎన్జీఓస్ హోమ్‌లో తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డైట్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఎంవీజే ఆంజనేయులు మాట్లాడుతూ వివిధ సాహితీ ప్రక్రియల్లో రచనలు సాగిస్తున్న గుండాబత్తినకు ఈ పురస్కారం అందజేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో తెలుగు భాషా వికాస సమితి అధ్యక్షుడు డీఆర్‌బీ ప్రసాద్, ఎన్జీఓస్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ ఫరీద్ బాషా, ఉపాధ్యక్షుడు ఎం.మాధవరావు, ఆర్‌వీఆర్ నరసింహారావు, ఎం.సాయిలక్ష్మి, వి.శ్రీనివాస్, నరహరశెట్టి ప్రసాద్, మొవ్వ ఎంపీడీఓ పి.సుధాప్రవీణ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


పీటర్‌ను సత్కరిస్తున్న తెలుగు భాషా వికాస సమితి సభ్యులు

ఓరుగంటి ట్రస్టు సేవలు అభినందనీయం

తోట్లవల్లూరు: ఓరుగంటి చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమని తహసీల్దార్ ఎం.కుసుమ కుమారి అన్నారు. ఓరుగంటి నాగభూషణం 25వ వర్ధంతి కార్యక్రమం స్థానిక లయన్స్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం ఘనంగా జరిగింది. ట్రస్టు చైర్మన్ ఓరుగంటి సుబ్బారావు, దుర్గ దంపతుల ఆధ్వర్యంలో వృద్ధులకు నూతన వస్త్రాల పంపిణీతో పాటు అన్నదానం నిర్వహించారు. వృద్ధులకు నూతన వస్త్రాలను తహసీల్దార్ కుసుమ కుమారి, ఎస్ఐ ఎం.అర్జునరాజు పంపిణీ చేశారు. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, ట్రస్టు ప్రతినిధులు ఓరుగంటి నాగేశ్వరరావు, బాబు, మాజీ సర్పంచ్ చాగంటి అంజిరెడ్డి, వల్లూరు మోహన్‌కుమార్, సలాం తదితరులు పాల్గొన్నారు.




ఉద్యాన పంటల్లో జాగ్రత్తలు

పమిడిముక్కల: భారీ వర్షాలు, వరదల దృష్ట్యా ఉద్యాన పంటలైన అరటి, పసుపు, కంద, కూరగాయల తోటల్లో తగు చర్యలు తీసుకోవాలని మండల హార్టికల్చర్ అధికారి నాగదేవిశ్రీ తెలిపారు. మండలంలోని ఐనపూరు గ్రామంలో ముంపునకు గురైన ఉద్యాన పంటలను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు అందజేశారు. తోటలలో నీరు నిల్వకుండా చేసుకోవాలని, నీరు నిల్వ ఉంటే వేరుకుళ్లు వస్తుందని, నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి కలిపి మొక్క మొదలులో పిచికారీ చేయాలన్నారు. పంటకు ఆకుమచ్చ, కాయకుళ్లు తెగులు వ్యాపించకుండా ముందు జాగ్రత్తగా ప్రాపికోనజోల్ 1 మిల్లీలీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. పసుపు పంటలో ఇనుపధాతు లోపం ఏర్పడి లేత ఆకులు పాలిపోయినట్లు కనబడితే 10 లీటర్ల నీటిలో 50 గ్రాముల అన్నభేది, నిమ్మచెక్క రసం, జిగురు మందుతో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలని సూచించారు.

చెరకు పొలాల పునరుద్ధరణకు సూచనలు

పామర్రు(తోట్లవల్లూరు): ఇటీవల కురిసిన అధిక వర్షాల వలన ముంపునకు గురైన చెరకు పొలాల పునరుద్ధరణకు ఉయ్యూరు చెరకు పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ డి.సుధారాణి సూచనలు తెలియజేశారు. తోట్లవల్లూరు మండలంలోని గరికపర్రు, పెనమకూరు, దేవరపల్లి గ్రామాలలోని చెరకు తోటలను గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీట మునిగిన చెరకు పైరులో పోషకాలు తగ్గుతాయని, అధిక నీటిని బయటకి పంపిన పిమ్మట ఎకరాకు సుమారు 25 కిలోల యూరియాతో పాటు 25 కిలోల పొటాష్ వేసుకోవాలని చెప్పారు. కాంప్లెక్సు ఎరువులు ఈ దశలో వాడకూడదని అన్నారు. తెగుళ్ల వ్యాప్తి అరికట్టడానికి ప్రస్తుతం ఉన్న మురుగు నీటిని బయటకు పంపి కొత్త నీటిను 2-3 సార్లు పెట్టాలన్నారు. పురుగులు అదుపులోనే ఉండడం గమనించామని, ఎటువంటి పురుగు మందులు/రసాయనాలు వాడరాదని అన్నారు. ఎలుకల నివారణకు బ్రోమోడియోలోన్ అనే ఎలుక నివారణ మందును విషపు ఎరల తయారీలో ఉపయోగించాలని సూచించారు. ఒక కిలో విషపు ఎర తయారీకు 960 గ్రాముల నూకలు, 20 గ్రాముల నూనె కలిపి 10 నిమిషాలు ఆరబెట్టాలని చెప్పారు. తదుపరి 20 గ్రాముల బ్రోమోడియెలోన్ మందును కలిపి ఎరను తయారు చేయాలని అన్నారు. ఈ మిశ్రమాన్ని 10-15 గ్రాముల చొప్పున పొట్లాలుగా చేసుకుని ఎలుకల కన్నాలలో వేసుకోవాలి. కార్యక్రమంలో ఉయ్యూరు ఉద్యాన అధికారి ఇన్‌చార్జి తోట్లవల్లూరు దేవిశ్రీ, కేసీపీ డీజీఎం జి.వెంకటేశ్వర్లు, అమర్నాథ్, చెరకు రైతులు పాల్గొన్నారు.

గుర్రపు డెక్క తొలగించనందునే పొలాల ముంపు



కాజ(మొవ్వ): పొలాలు మునిగిపోవటానికి డ్రైన్‌లలో గుర్రపు డెక్క పూడిక తీత తీయకపోవటమేనని మొవ్వ మండలం కాజ గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్పపీడన ప్రభావంతో కాజ గ్రామంలో అధిక శాతం పొలాలు నీట మునిగాయని, గ్రామ శివారు మందపాలెం వంతెన వద్ద గుర్రపు డెక్క పేరుకుపోవటంతో నీటి పారుదలకు ఆటంకం ఏర్పడిందని రైతులు మంద శ్రీనివాసరెడ్డి, పేకేటి సీతారామిరెడ్డి, వి.వెంకయ్య, టి.వెంకటేశ్వరరావు తెలిపారు. గ్రామ శివారులో వంతెన సమీపంలో ఐనంపూడి డ్రైన్ కట్ట తెగిపోయేందుకు సిద్ధంగా ఉందని, అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. పంట నష్టం అంచనాలు వేసి రైతులకు తగిన న్యాయం చేయాలని కోరారు.